మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## రాహుల్‌గాంధీ దృష్టికి మైనార్టీల సమస్యలు



రాహుల్ గాంధీకి సమస్యలు తెలుపుతున్న ఇమ్రాన్

**చౌటకూరు, నవంబరు 7, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్ పాల్గొని రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని చౌటకూరు నుంచి గడిపద్దపూర్ వరకు సాగిన జోడో యాత్రలో పాల్గొన్న ఇమ్రాన్‌ను మాజీ ఉప ముఖ్యంత్రి దామోదర్ రాజనర్సింహా ఇమ్రాన్‌ను రాహుల్‌కు గాంధీకి పరిచయం చేయించారు. రాష్ట్రంలో మైనార్టీలు, మైనార్టీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, నిరుద్యోగ యువత పడుతున్న బాధలను ఇమ్రాన్ రాహుల్ గాంధీ దృష్టికి తెచ్చారు.

## దాడి చేసిన వ్యక్తికి వేయి రూపాయల జరిమాన

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** డిసెంబరు 2015 3వ తేదీన విఆర్‌ఏపై దాడి చేసిన ఓ ప్రయివేటు సంస్థ ఉద్యోగికి సోమవారం జరిమాన విధిస్తూ న్యాయమూర్తితీర్పు వెలువరించినట్లు జహీరాబాద్ పోలీసులు పేర్కొన్నారు. ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. 3 డిసెంబరు 2015న ఉదయం 9.30 గంటల ప్రాంతంలో విఆర్ఏ గజ్జల జైపాల్‌ను పట్టణంలోని శ్రీరాం చిట్స్ ఫైనాన్స్‌లో విధులు నిర్వహిస్తున్న పట్లోళ్ల ప్రకాంత్ చిట్టీ డబ్బులు కట్టడం లేదంటూ విఆర్ఏ జైపాల్‌పై దాడి చేశాడన్నారు. దాడిలో జైపాల్ మూతి పళ్లు విరిగిపోయాయన్నారు. అప్పట్లో బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి ప్రశాంత్‌ను రిమాండ్‌కు పంపారన్నారు. కేసును అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీపాల్‌రెడ్డి విదించి దాడి చేసినట్లు రుజువు చేయడంతో జహీరాబాద్ కోర్టు ప్రతమ శ్రేణి న్యాయాధిపతి శ్రీమతి జి అనూష నేరస్తుడికి వేయి రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. కోర్టు కానిస్టేబుల్ కుమార్ సాక్షులను సక్రమంగా కోర్టు నందు హాజరుపర్చి నేరస్థుడికి శిక్ష పడేలా తన వంతు విధులు నిర్వహించారన్నారు.



ఆదిలక్ష్మి ఆశ్రమంలోని శివ లింగంకు మహాజలాభిషేకం చేయడానికి కళశాలతో వెళ్లుతున్న మహిళలు

## కౌడిపల్లిలో కార్తీక శోభ

**కౌడిపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త:** కౌడిపల్లి పంచాయతీకి చెందిన శేరితాండలో గల ఆదిలక్ష్మి ఆశ్రమ నాల్గవ వార్షికోత్సవ ఉత్సవాలు ఆశ్రమ నివాసి శరణు గురు మహారాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. ఉత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమి పర్వదినముకు ముందు రోజైన సోమవారం ఆశ్రమంలో గల శివ లింగాన్నికి ఉదయం వేద బ్రహ్మణుల చేత రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం కౌడిపల్లి లోని శ్రీ అభయ రామాలయం నుండి ఆశ్రమానికి మహిళ మణులతో 108 నూతన కళషాలతో శివ నామస్మరణ చేసుకుంటు శేరితాండ వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్ళడంతో కౌడిపల్లిలో పెద్ద పండుగ వాతావారణం ఏర్పడింది. ఈ ఉత్సవాలల్లో గిరి పుత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని కళశాలతో పవిత్ర నది జలాలను శివ లింగంకు మహా జలాభిషేకం చేయడానికి ర్యాలీలో వెళ్లిడంతో శేరితాండలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆశ్రమ నివాసి శరణు గురు మహారాజు మాట్లాడుతు మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన బాన్సువాడ ప్రతాప్ రెడ్డి గత ఐదు సంవత్సరాల క్రితం హిమాలయాలల్లో స్వయంగా వెలసిన జ్యోతిర్లింగమైన శ్రీ కేధార్‌నాథ్ స్వామిని దర్శించుకోని తిరిగి ప్రయాణంలో మార్గ మధ్యలో గల పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున కళశాలతో ర్యాలీగా వెళ్లి బోలేనాథుడికి మహాజాలాభిషేకం చేయడానికి చూసి, తాను కూడ శివ భక్తులతో చేయించాలని ధృడ సంకల్పంతో స్వగ్రామానికి వచ్చిన తర్వాత నాటి నుండి కౌడిపల్లిలోని శేరి తాండలో గల శివలింగంకు ఈ విధంగా చేయడం తనకెంతో సంతోషంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. శివ భక్తులు ప్రతాప్‌రెడ్డి, రమదేవి దంపతులు, రాజ్యం నెల్లూర్, రాందాసుపల్లి మాణిక్య శ్రీనివాస్ యా దవ్, చంద్రం లక్ష్మి దుర్గా గౌడు, జగన్ నాయక్, కౌడిపల్లి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రలో మెదక్ వాసుల సర్వ మత ప్రార్థనలు

### -రాహుల్ గాంధీతో కలిసి మెదక్ కాంగ్రెస్ నేతల పరుగులు



రాహుల్ గాంధీకి మెదక్ చర్చి నమూనాను అందజేస్తున్న మత పెద్దలు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్7 ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో మెదక్ పట్టణానికి చెందిన హిందూ, ముస్లిం, క్రైస్తవ మత గురువులు సర్వమత ప్రార్థనలు చేశారు. సంగారెడ్డి జిల్లా నిజాంపేట సమీపంలో మెదక్ పట్టణానికి చెందిన మత గురువులు వేచి ఉండగా వారిని చూసి రాహుల్ ఆంధీ దగ్గరకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత మెదక్ మర్చి నమూనాను రాహుల్ గాంధీకి అందజేశారు మత పెద్దలు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్ని మతాల పెద్దలు రాహల్ గాంధీని కలిశారు. ఈ సందర్భంగా దివంగత ప్రధాని ఇందిరాగాంధీని గుర్తు చేయగా మీరు మా నానమ్మ నియోజకవర్గ వాసులు కదా అని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత హాఫీజోద్దీన్, మత పెద్దలు మధు పంతులు, వైద్య శ్రీను, మౌలానా మోయిజుద్దీన్, జాకీర్, అసద్, ఫాదర్ రెవరెండ్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్‌లో హట్టహాసంగా సదర్ ఉత్సవాలు



సదరు ఉత్సవాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి గొల్ల కురుమ సంఘం అధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయం నుండి పోతులతో డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. యువకులు ఉత్సాహంతో తీన్మార్ స్టెప్పులు వేశారు. ఈ సదరు ఉత్సవాలు చూసేందుకు చుట్టు ప్రక్క గ్రామాల యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉత్సవాల్లో సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఎంపిటిసి ముతకాని అంతమ్మ రాములు, పెద్దగొల్ల శ్రీహరి, ఒగ్గు వెంకట్, ఒగ్గు బుచ్చయ్య, అరుణ్, బండ అరుణ్, ప్రకాష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### కేతకి ఆవరణలో వైభవంగా జల్యనోత్సవం

**ఝరాసంగం, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జల్యనోత్సవ పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు. ఆలయ జంగములు మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్, ఎంపిడిఓ సుజాత, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.



జల్యానోత్సవం పూజలు చేస్తున్న దృశ్యం

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

### సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్,శ్రీనివాస్‌రెడ్డిలతో కలసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న ప్రతీ ఫిర్యాదు సత్వరమే పరిష్కరించి ఆ నివేదికను తనకు అందజేయాలన్నారు. బాదితులు న్యాయం కోం ఆశతో వస్తారని వారికి తగిన సేవ అందించడమే మన ముఖ్యమైన విధి అన్నారు. ఈ సందర్బంగా నిర్వహించిన ప్రజావాణికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏవో అబ్దుల్ మహ్మాన్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో...

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన వివిధ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. సంబంధింత అధికారులు అర్జీదారు సమస్యను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై 40 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాధికారమణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ అర్బన్‌లో..

**మెదక్ అర్బన్, నవంబర్7 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి వెనువెంటనే పరిష్కరించవలసిందిగా రాజస్వ మండలాధికారి సాయిరాం అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులకు అధికారులు స్పందిస్తూ సమస్యలు పరిష్కరించడంతో పాటు సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతుండడం పట్ల ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతున్నాయని నమ్మకంతో ప్రజావాణికి వస్తున్నారని అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన 55 వినతులను జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌తో కలిసి తీసుకున్నారు. ఇందులో రెండు పడకల ఇండ్లు కావాలని 20 దరఖాస్తులు, ఆసరా పింఛనుకు సంబంధించి 10 వినతలు రాగా మిగతా 25 భూ సమస్యలు, తదితర శాఖలకు సంబంధించినవి ఉన్నాయని, వాటిని ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని, ప్రజలకు మనపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సత్వర చర్యలు తీసుకోవల సిందిగా సాయిరాం అధికారులకు సూచించారు. కొన్ని వినతులు ఇలా.. అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్న రైస్‌మిల్లు నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసిందిగా వెల్దుర్తి మండలం హస్తల్‌పూర్ ఉప సర్పంచి రమేష్, ఎంపీటీసీ బాబులు ఫిర్యాదు చేయగా ఈ విషయంపై వెంటనే విచారణ జరిపి నివేదిక అందజేయాలని వెల్దుర్తి తహశీల్దార్‌ను ఆదేశించారు. మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో ఉన్న గ్లోబల్ స్టీల్ కంపెనీ కార్మికుల పట్ల భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల కార్మికులు చనిపోతున్నారని, యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవలసిందిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి తదితరులు ఫిర్యాదు చేయగా పరిశీలించి నివేదిక అందజేయ వలసిందిగా పరిశ్రమల కేంద్ర జిల్లా మేనేజర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, పశు సంవర్ధక శాఖాధికారి విజయ శేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కమలాకర్, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్‌రావు, ఏడుపాయల ఈవో శ్రీనివాస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిరా, కలెక్టరేట్ ఏవో యూనుస్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి తదితరులు



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న రాజస్వ మండలాధికారి సాయిరాం

# కాజిపేటలో విషాదఛాయలు

## కొడుకు మృతి చెందాడన్న వార్త విని.. తల్లి గుండె పోటుతో మృతి



కాజీపేటలో తల్లి కోడుకులు మృతి చెందగా వారి కుటంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కాంగ్రెస్ టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్,,నవంబర్ 7, ప్రభాతవార్త:** కన్న కొడుకు మృతి చెందాడన్న వార్త విని ఓ తల్లి గుండె పగిలి కలత చెంది అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందిన మనుసును కదిలించే హృదయ విదారక సంఘటన నర్సాపూర్ మండలంలోని కాజిపేట గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు పోలీసులు, గ్రామస్తు లు తెలిపిన ప్రకారం.. కాజిపేట గ్రామానికి చెందిన ముచ్చర్ల స్వరూప నర్సింహ్మాగౌడ్ దంపతుల కు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. కూతురు పెల్లి కాగా పెద్ద కుమారుడు శేఖర్‌గౌడ్ ఓ ప్రవేటు కంపెనీలో పని చేస్తుండగా చిన్నకుమారుడు ముచ్చర్ల విజయ్‌గౌడ్ (32) గ్రామంలో డైరీ ఫామ్ నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఈ డైరీ పామ్ లో తెచ్చిన గేదెలు మృత్యువాత పడటం తదితర సమస్యలు పడుతు అప్పులు తెచ్చి ఫామ్ ను నడుపుతున్నాడు, డైరీ పామ్ నడపటం కోసం పెట్టుబడికి అప్పులు చేశారు. కాగా ఈ డైరి పామ్ నుండి ఆదాయం రాకపోగా అప్పులు అధికమై అప్పుల బాధలు భరించలేక గడ్డి మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటంబీకులు అపస్మారక స్థితికి చేరుకున్న విజయ్‌గౌడ్‌కు చికిత్స నిమిత్తం మొదట నర్సాపూర్‌లోని ప్రవేటు ఆసుపత్రికి తరిలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో సూరారం లోని ఆసుపత్రికి తరిలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కన్నకొడుకు కన్నుల ముందే ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన కొడుకు విగత జీవిని చూసి చలించి కలత చెందిన మృతుడు విజయ్‌గౌడ్ తల్లి స్వరూప ఆదివారం రాత్రి కలత చెంది గుండె పగిలి గుండె పోటుతో మృతి చెందింది. దీంతో తల్లి కొడుకుల ఒకేసారి మృతి చెందడం పట్ల కాజిపేట గ్రామంలోవిషాద చాయలు అలుముకున్నాయి. కాగా మృతుడు విజయ్‌గౌడ్ కు బార్యశిరిషా ఒక కొడుకు సూర్య ఉన్నారు. మృతుడి తండ్రి నర్సింహ్మాగౌడ్ పిర్యా ధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.




మృతి చెందిన విజయ్‌గౌడ్, స్వరూప (ఫైల్)

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే, టిపిసిసి అధికార ప్రతినిధి

కాజిపేట గ్రామానికి చెందిన తల్లి ముచ్చర్ల స్వరూప, కొడుకు ముచ్చర్ల విజయ్ గౌడ్ లు తల్లి కొడుకులు ఒరేసారి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి,మరియు కాంగ్రెస్ టిపిసిసి అధికార ప్రతినిధి ,కాజిపేట ఎంపిటిసీ ఆంజనేయులుగౌడ్ లు పరామర్శించారు. ఒకేసారి తల్లి కొడుకులు మృతి చెందడం పట్ల వారు దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. ఈ మేరకు తల్లి కొడుకుల మృతి పట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటంబాన్ని అన్నివిదాల ఆదుకుంటామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పెరొనంకన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి,మరియు కాంగ్రెస్ టిపిసిసి అది కార ప్రతినిధి ,కాజిపేట ఎంపిటిసీ ఆంజనేయులుగౌడ్ లు మనోధైర్యం కల్పిం చారు. వారి వెంట నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి,కౌన్సిలర్ రాంచందర్, మార్కెట్ కమిటీ డైరక్టర్‌లు జ్ఞానేశ్వర్, సాగర్,నాయకులు కుమ్మరి నాగేశ్,ఆంజనేయులుగౌడ్ కాజిపేట సర్పంచ్ హేమల తమదన్‌మోహన్ తదితరులున్నారు



ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి

**రేగోడ్, నవంబర్ 7, ప్రభాతవార్త:** రేగోడ్ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సోమవారం నాడు ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవో నెంబర్ 4 ప్రకారం 15,600 రూపాయల జీతాన్ని అమలు చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బస్వరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలు, సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, క్యాజువల్, డైలీ వేస్, ఫుల్ టైం, కంటెంట్, కన్సాలిడేంట్, పే వర్కర్స్ లతో పాటు సర్పంచ్‌లకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి జీవో నెంబర్ 60, 64, జీవో నెంబర్ 1114327 ప్రకారం వివిధ శాఖల్లో పనిచేసే కార్మికులకు 30 శాతం వేతనాలు పెంచి 2021 జూన్ నెల నుండి వేతనాన్ని అమలు చేస్తుందన్నారు. కానీ గ్రామపంచాయతీ కార్మికులకు, సిబ్బందికి వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆయన ఆవేధనవ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు విద్యా, వైద్య ఖర్చులు ఇతర ఆర్థిక భారాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే 15,600 రూపాయల జీతాన్ని అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సిఐటియు జిల్లా కార్యదర్శి బస్వరాజ్ డిమాండ్ చేశారు. అంతకుముందు గ్రామపంచయతీ కార్మికులకు, సిబ్బందికి సబ్బులు, సర్పులు, నూనెలు, యూనిఫాంలు అందరికి అందజేయాలని వారు కోరుతూ ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

## 9న మంత్రి హరీష్‌రావు పర్యటన

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తారీఖున రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంత్రి పర్యటనపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్, ఆర్డీఓ రమేశ్‌బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, కలెక్టర్ శరత్‌లు మాట్లాడుతూ మంత్రి పర్యటనను పురష్కరించిన ఆయా శాఖల అధికారులు తమ ఆదీనంలో కొనసాగుతున్న పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. 9న ఉదయం మంత్రి హరీష్‌రావు కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభిస్తారని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌లు పేర్కొన్నారు. జహీరాబాద్ మండలంలోని రంజోల్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభిస్తారన్నారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రహమత్ నగర్‌లో నిర్మించిన డబల్ బెడ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు సర్టిఫికెట్లును అందచేస్తారన్నారు. అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్‌లు పట్టణంలో 10 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మాడల్ మార్కెట్ కాంప్లెక్స్‌ను పరిశీలించి రహమత్‌నగర్‌లో నిర్మించిన ఇండ్లను పరిశీలించారు. డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మంత్రి పర్యటనపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# వ్యాక్సినేషన్‌తో ఎటువంటి దుష్పరిణామాలు ఉండవు

## పిల్లలకు తప్పనిసరి వ్యాక్సినేషన్ వేయించాలి : అదనపు కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, విద్య, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 7 నుండి 19 వరకు టి.డి వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాలు, 16 సంవత్సరాల వయస్సుగల పిల్లాలందరికి తప్పనిసరిగా టి.డి వ్యాక్సినేషన్ వేయించాలన్నారు. ఆయా పాఠశాలలో నిర్ణీత తేదీలో టి.డి వ్యాక్సినేషన్ వేస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలుపాలన్నారు. 10 సంవత్సరాలు, 16 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికి తప్పనిసరిగా టి.డి వాక్సినేషన్ వేయించాలన్నారు. ఆయా పాఠశాలలో నిర్ణీత తేదీలో టి.డి వ్యాక్సినేషన్ వేస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులకు తెలుపాలన్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాఠశాలలకు వస్తారని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఐదు, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అనగా 10-16 సంవత్సరాల వయస్సు పిల్లలందరికి వ్యాక్సినేషన్ వేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలో ఐదవ తరగతి చదువుతున్న 30,930 మందికి 25,384 మంది పదవతరగతి విద్యార్థులకు కమ్యూనిటీ స్థాయిలో గల పిల్లలు 2378 మందికి సోమవారం (నవంబర్ 7) నుండి 19వ తేదీ వరకు ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించి వ్యాక్సినేషన్ వేస్తారాని తెలిపారు. ఈ వ్యాక్సిన్‌తో ఏ విధమైన దుష్పరిణామాలు ఉండవి, భోజనం చేసిన తర్వాత వ్యాక్సిన్ వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాధికా రమని, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ గాయత్రిదేవి, డాక్టర్ శశాంక్, విద్యాధికారి నాంపల్లి రాజేష్, సంక్షేమ శాఖల అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్‌సిఓలు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, పక్కన డిఆర్ఓ రాధికారమణి


కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన తెలుగు యువత నాయకులు

## తెలంగాణలో టిడిపి పూర్వ వైభవానికి కృషి

**-తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ చందర్‌రావు**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 7 ప్రభాతవార్త:** తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.కె.రమేష్‌చందర్‌రావు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌చందర్‌రావు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అమరవీరుల పునాదులపై అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబం మాత్రం ఆస్తులను వేల కోట్లకు పెంచుకుంటుందన్నారు. టీడీపీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆ ఆయన వెంట తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్, రాష్ట్ర కార్యదర్శి రూపేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


మల్లికార్జునస్వామి ఆలయంలో శివ లింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

**వెల్దుర్తి, నవంబర్ 7 ప్రభాతవార్త:** కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శివలింగానికి అర్చనలు, అభిషేకాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఉన్న ఉసిరి చెట్టు కింద దీపారాధన చేశారు. పరిసర ప్రాంత ప్రజలే కాకుండా హైదరాబాద్ నుంచి భక్తులు ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొండగుహల్లో ఉన్న శివలింగానికి పూజలు నిర్వహిస్తే అంతా బాగుంటుందనే నమ్మకంతో ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. అలాగే విజన్ ఓల్డ్‌ఏజ్ హోమ్, నర్సాపూర్ నుండి నిర్వాహకురాలు కె.అపర్ణ ఆధ్వర్యంలో 40మంది వృద్ధులు పాల్గొని అభిషేకాలు, అర్చనలు, దీపారాధన చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేశం అన్ని చర్యలు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం పరమేష్, ప్రభాకర్, ఆంజనేయులు, గణేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## అమ్మవారికి బోనాలు సమర్పణ


జగదాంబ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న గ్రామస్థులు

**చిన్నశంకరంపేట, నవంబరు 7,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి తండాలో జగదాంబ అమ్మవారి 25వ వార్షికోత్సవాలను సోమవారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కోడావత్ బుచ్చమ్మ, నాయకలు విటల్, మంగ్యానాయక్, శంకర్ నాయక్, తుకారాం నాయక్, పరుశురాం నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్


ఉదయ్‌కుమార్‌కు నియమక పత్రాన్ని అందిస్తున్న రమణ

**చిన్నశంకరంపేట, నవంబరు 7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమణ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఉదయ్‌కుమార్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని, గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ అబివృద్ధికి పాటు పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యానారాయణగౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శివకుమార్, మాజీ ఎంపీటీసీ అంజాగౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకలు రమేష్‌గౌడ్, ప్రేమ్ రాథోడ్, మోహన్ నాయక్, రవిచంద్, మహిపాల్, అక్బర్, శ్రీనివాస్, ఉషయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం అంబాజిపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న డీఎల్పీవో రాజేంద్రప్రసాద్, డీపీవో తరుణ్‌కుమార్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. లక్ష్మణ్ ఎంపీడీవో కార్యలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తుంటాడు.

## ధాన్యం కుప్పలను తొలగించాలి

**చిన్నశంకరంపేట, నవంబరు 7,ప్రభాతవార్త:** రహదారుల వెంట ఆరబెట్టిన ధాన్యం కుప్పలను వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నందు డిమాండ్ చేశారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ...రహదారులవెంట రైతులు దాన్యం తూర్పరబెట్టడం ద్వారా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే ఇబ్బందులు తప్పడం లేదని, ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా అన్ని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.


మదూర్ వద్ద రోడ్డుపై ఆరబెట్టిన దాన్యం కర్రలు

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

**కొల్చారం సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్**


మాట్లాడుతున్న నాగురి మనోహర్

**కొల్చారం, నవంబర్ 7 ప్రభాతవార్త:** ఈ ఏడు ఖరీఫ్ సీజన్‌లో వారం రోజుల్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించినట్లు కొల్చారం సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్ తెలిపారు. రైతులు, అధికారులు, సొసైటీ సిబ్బంది, డైరెక్టర్ల సహకారంతో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. సోమవారం కొల్చారంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ నాగురి మనోహర్ మాట్లాడుతూ కొల్చారంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. వారం రోజుల వ్యవధిలో 7,595 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. వారంరోజుల్లో మొత్తం 18,988 బ్యాగుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇప్పటివరకు 32 లారీలు, 5 ట్రాక్టర్లను రైస్‌మిల్లు లకు తరలించినట్లు తెలిపారు. మరో 70 లారీల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి సహకారంతో కొల్చారంలో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. రైతులు, అధికారులు, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది సహకారం ఎంతో ఉం దని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దోమకొండ దేవదాసు, సీఈవో పార్థిగారి కృష్ణ, సొసైటీ సిబ్బంది బిట్ల నర్సింలు, శంకర్ పాల్గొన్నారు.


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## కురుమ చైతన్య తృతీయ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలి

**హుస్నాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** కురుమ యువ చైతన్య తృతీయ వార్షికోత్సవ మహాసభలను విజయవతం చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు సూరు ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించే వార్షికోత్సవాలకు హుస్నాబాద్ మండలం నుండి కురుమ కులస్థులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్షికోత్సవాలకు సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు యాదగిరి, పట్టణ అధ్యక్షుడు గద్దం కొమురయ్య, నాయకులు వీరల్గియ్య, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**బెజ్జంకి, నవంబరు 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర సోమవారం తెలంగాణలో ముగుస్తుండడంతో బెజ్జంకి నాయకులు కామారెడ్డి జిల్లాలో పార్టీ బెజ్జంకి మండలశాఖ నేతృత్వంలో భారీగా తరలి వెళ్లి యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రకు వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్‌రెడ్డి, నాయకులు దామోదర్, మైల ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చరణ్ సాయిదాస్‌కు కాళోజీ సాహిత్య సేవ అవార్డు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

అక్షర క్షౌముది సేవా సంస్థ తృతీయ వార్షికోత్సవంలో అనేక రచనలు, సంకలనాల ముద్రలు, సాహిత్య సేవలు చేసిన నేపథ్యంలో సిద్దిపేటకు చెందిన ప్రముఖ కవి రచయిత మునిపూసల వేమన శ్రీ చరణ్ సాయినాద్‌కు కాళోజీ స్మారక సాహిత్య సేవా పురస్కార్ అవార్డు అందించడంతో పాటు శాలువాతో సత్కరించి జ్ఞాపికను సోమవారం రోజున హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ముఖ్య అతిధులు ఏగూరి నరసింహారెడ్డి, మేడ్చల్ అదనపు కలెక్టర్, అక్షర క్షౌముది అధ్యక్ష కార్యదర్శులు తులసి వెంకటరమణాచార్యులు, మూర్తి శ్రీదేవి, నిర్వాహకులు తాళ్లురి వెంకటకృష్ణ, ఐనంపాటి శ్రీలక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడి వచ్చే పంటలు సాగు చేయాలి

**హుస్నాబాద్, నవంబరు 7,ప్రభాతవార్త :** రైతులు అధిక దిగుబడి వచ్చే పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సుష్మ అన్నారు. సోమవారం బంజేరుపల్లి గ్రామంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుతో పాటు యాసంగి పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ ఏరియా ఆఫీసర్ శివప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ రవళి, ఎంపిటిసి జయలక్ష్మి, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జనార్ధన్‌రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై విద్యార్థులకు రాత పరీక్ష పోటీ

**-విజేతలకు 25 వేల నగదు బహుమానం**

**హుస్నాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా 9వ తరగతి విద్యార్థులకు రాజ్యాంగంపై ప్రతిభా పోటీ నిర్వహించనున్నట్లు డిడబ్ల్యూజెఎస్ జిల్లా కార్యదర్శి చంద్రం తెలిపారు. సోమవారం హుస్నాబాద్‌లోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సంఘం హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొడుమల్ల సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష ఈనెల21న అన్ని మండల కేంద్రాలలో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ పరీక్షలో ప్రతిభ చూపిన మొదటి విద్యార్థికి రూ 25వేల నగదుతో పాటు రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ 15వేల నగధు తో పాటు సర్టిఫికెట్లను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా బాద్యులు రాజలింగం 8008808976, ప్రసాద్ 9177809956, రవి 9959201086, నర్సయ్య9949413787తో పాటు హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొడ్ముల్ల సంపత్ 9441131761 నంబర్లకు సంప్రదించాలన్నారు.


మాట్లాడుతున్న డిడబ్ల్యూజెఎస్ జిల్లా కార్యదర్శి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## నేషనల్ హైవే పనులను వెంటనే ప్రారంభించాలి

**-రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

మెదక్ టూ సిద్దిపేట నేషనల్ హైవే పనులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మం త్రి హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్ అండ్ బి అధికారులతో హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌వో లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన హైవేకు సంబంధ్పించిన రీచ్ 1, రీచ్ 2 పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసేకరణ పనులను వేగంగా జరపాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను ఆదేశించారు. నేషనల్ హైవే వేల్లే గ్రామాల వద్ద 4లైన్ల రోడ్డు, స్ట్రీట్ లైట్స్, సైడ్ డ్రైన్‌లు, రేలింగ్, ఫుట్‌పాత్, సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. రీచ్ 1 నేషనల్ హైవే సిద్దిపేట జిల్లాలోని పోతారెడ్డిపేట నుండి రంగధాంపల్లి బ్రిడ్జి వరకు, రీచ్2 పనులు మెదక్ నుండి నిజాంపేట వరకు నిర్మాణం సాగనున్నట్లు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్‌బి నేషనల్ హైవేస్ విభాగం ఈఈ ధర్మారెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైన్‌షాపులకు కొమ్ముకాస్తున్న ఎక్సైజ్ అధికారులు

**అక్కన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త :** మండలంలోని వైన్‌షాప్ యజమానులకు ఎక్సైజ్ అధికారులు కొమ్ముకాస్తున్నారని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజున అక్కన్నపేటలో ఆయన మాట్లాడుతూ మండలంలో వైన్‌షాపుల యాజమాన్యం బెల్ట్‌షాపులు నిర్వహించేవారికి ఒక్కో క్వార్టర్‌కు ఎమ్మార్పీకంటే అదనంగా రూ.20 వసూలు చేస్తూ నిబంధనలు ఉల్లంగిస్తున్నారని తద్వారా తీసుకెల్లిన బెల్ట్ షాపుల యాజమాన్యం క్వార్టర్‌కు రూ. 40 నుండి రూ. 50 వరకు ఎక్కువ వసూలు చేస్తూ మధ్యతరగతి కుటుంబాలను దోచుకుంటున్నారని మండి పడ్డారు. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకనే నాధుడే లేకపోగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న వారు ఇతర మండలాల నుండి మద్యం తీసుకురావద్దని హుకుం జారీ చేశారని, కాదని తీసుకొచ్చి విక్రయిస్తున్న కొంత మందిపై ఇటీవల వైన్‌షాప్ యాజమాన్యంతో కుమ్మకైన ఎస్ఐ వారిని అరెస్టు చేసి తహశీల్దార్ ముందు బెండోవర్ చేశారని గుర్తు చేశారు. ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్స్ యాజమాన్యాన్ని ఒదిలిబెల్ట్ షాపుల నిర్వహించే పేద మధ్యతరగతి వారిని భయభ్రాంతులకు గురిచేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైన్ యాజమాన్యంతో కుమ్మకైన ఎస్ఐపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

**మిరుదొడ్డి, నవంబరు 6, ప్రభాతవార్త :** మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని రుద్రారం సర్పంచ్ మల్లన్నగారి శాంతమ్మ అన్నారు. సోమవారం గ్రామంలోని చెరువులో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న చేపపిల్లలను ఉప సర్పంచ్ పర్శరాములు, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్‌గౌడ్‌తో కలసి చెరువులో వొదిలారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మలన్నగారి బిక్షపతి, వార్డు సభ్యులు వెంకట్‌బిక్షపతి పాల్గొన్నారు.

## పదేళ్లు దాటితే ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

**-జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

పదేళ్లు దాటితే ఆదార్ కార్డును కచ్చితంగా అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. సోమవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆదార్ అప్‌డేట్ చేసుకునేందుకు ప్రజలకు అవగాహన ప్రచారానికి రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ బ్యాంక్‌ఖాతాలు, ఉపకార వేతనాలు, సిమ్‌కార్డు, బ్యాంకు రుణాలతో పాటు ఒక దేశం ఒక రేషన్ కింద దేశంలో ఎక్కడైనా ఉపకార వేతనాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిపివో, ఆర్డీవోలు, జడ్పి సిఈవో, కలెక్టర్ ఏవో, జిల్లా మేనేజర్ అనంత్‌కుమార్, నరేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం: మున్సిపల్ చైర్మన్


వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ తదితరులు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 7, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం–ఒకవార్డు పర్యటన కార్యక్రమం రెండవ సోమవారం కూడా కొనసాగింది. పాలకవర్గం అంతా కలిసి పట్టణంలోని 6వ వార్డు, 7వ వార్డులలో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఆయా వార్డులలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను స్వీకరించారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అన్ని వార్డులలో ఉన్న సమస్యలను దశలవారీగా తీరుస్తామని చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. నిధులను బట్టి ఏ సమస్య అత్యవసరమో, ఏది తర్వాత చేయాలో పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. అందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, దేమె యాదగిరి, మల్యాల కవితా కిషన్, చిలుక గంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, దేవుని రాజు, చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్‌తో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్‌లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సం

**కౌడిపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని శివాలయాల్లో కార్తిక దీపోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కార్తిక పౌర్ణమి ప్రవేశ రోజు ఉదయం నుండి స్త్రీలు నూతన వస్త్రాలను ధరించి, ప్రతి ఇంటి ముందు గల తులసి గద్దెలను అంగరంగ వైభవంగా రక రకాల పూలతో అందంగా అలకరించి, పందిళ్లు వేసి, తులసి, శమివృక్షాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తులసి గద్దెలవద్ద బాణ సంచా పేల్చి, తీపి వంటలతో మహానైదేవ్యాలను తులసి, శమివృక్షాలకు సమర్పించారు. సాయంత్రం ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున నూనే దీపాలను వెలి గించారు. వెల్మ కన్నె గ్రామంలోని రాయగిరి వెంకటేశ్వరాలయం, బాలవీర హన్మాన్ మందిరం, కౌడిపల్లిలోని అభయ రామాలయం, శ్రీకేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం, రేణుక ఏల్లమ్మ ఆలయాల వద్ద భక్తులు పెద్ద ఎత్తున దీపాలను వెల్గించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అలాగే తునికి గ్రామ శివారుల్లో వెలసిన శ్రీనల్లపోచమ్మ ఆలయాల వద్ద భక్తులు 51 వేల దీపాలను వెల్గించి, కార్తిక పౌర్ణమి దీపోత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఆర్చకులు శివప్ప తీర్థప్రసాదాలను అందజేశారు. తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వివిధ రకాలలో దీపాలంకరణ కొనసాగింది. కాగా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు.

## భగళాముఖి దేవాలయంలో ఘనంగా జ్వాలా తోరణం

**శివ్వంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ భగళాముఖి శక్తి పీఠం(బాలాలయం)లో కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం అమ్మవారికి జ్వాలా తోరణం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వందలాదిగా మహిళలు మంగళ హారతులతో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ట్రస్టు సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. శివకుమార్‌గౌడ్, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, శాస్త్రుల దేవదత్తు శర్మ, శాస్త్రుల వామనశర్మ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

## నేడు లక్ష దీపారాధన

**కొల్చారం, నవంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నఘనపూర్ గ్రామ శివారులోని ఘనపూర్ ఆనకట్టవద్ద వనదుర్గా భవాని దేవాలయంలో నేడు (మంగళవారం) లక్ష దీపారాధన, అన్నదానం, పద్మయుగము ఈ కార్యక్రమాలు సాయంత్రం వేళల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు పుల్లబోయిన యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పుల్లబోయిన యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ముదిరాజ్ సంఘ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దళితబంధు ఇస్తావా.. రోడ్డెక్కమంటావా?

**-ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పుర్రె మహేష్ మాదిగ**

**కొల్చారం, నవంబర్ 7 ప్రభాతవార్త:** దళితబంధు ప్రవేశపెట్టి సంవత్సరం దాటుతున్నా కొల్చారం మండలంలో ఇవ్వకపోవడం విడ్డూరమని ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పుర్రె మహేష్‌మాదిగ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తక్షణమే కొల్చారంలో మండలంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల వర్తింపజేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కోరుతున్నామన్నారు. లేకుంటే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. మండలంలో అడుగడుగునా దళిత సంఘాలు అడ్డుకుంటాయని, నిరసన సెగలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

## గోశాలకు గ్రాసం అందజేత

**శివ్వంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఆధీనంలో ఉన్న గోశాలకు తూప్రాన్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గంప సిద్దిరాములు 160 గడ్డి మోపుల గ్రాసాన్ని గోశాలకు అందజేయడం జరిగింది. గోశాలకు గ్రాసం కొరత ఉందని తెలుసుకున్న గంప సిద్ధిరాములు గ్రాసాన్ని అందజేశారు. సిద్ధిరాములు కుటుంబ సభ్యులను గోశాల కమిటీ సభ్యులు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తతో పాటు పలువురు అభినందించారు. గోమాతను పూజించే వారికి తప్పకుండా కరుణ కటాక్షాలు ఉంటాయని నిర్వాహకులు అంటున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదె చంద్రం**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చంద్రం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 7, ప్రభాతవార్త :** దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు ఎస్‌సి కాలనీలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్‌చైర్మెన్ పల్లె జితేందర్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళారుల చేతికి ధాన్యం అందకుండా చేసేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, సొసైటీ డైరెక్టర్‌లు పోచమ్మల ఐలయ్య, దేవుని నర్సింలు, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు(గజ్జెల్), సెక్రటరి దుర్గారెడ్డి, శ్రీనివాస్, రైతులు బైరం కుమార్, ఒడ్డి స్వామి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నంగునూర్, నవంబరు 7, ప్రభాతవార్త :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని ఏఎంసి చైర్మెన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం కోనాయపల్లి, తిమ్మాయపల్లి, నంగునూర్, ఘనాపూర్, గట్లమల్యాల, నాగరాజ్‌పల్లి, ఆంక్షాపూర్ గ్రామాలలో పిఎసిఎస్ చైర్మెన్‌లు కోల రమేష్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభ్వుం ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దనే ఉద్దేశంతో గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

**మిరుదొడ్డి, నవంబరు 6, ప్రభాతవార్త :** నేరాల నియంత్రరణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని దబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. సోమవారం మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్‌కు సిసి కెమెరాలతో పాటు ఎల్ఈడి టివిని కాంగ్రెస్ నాయకులు మద్దెల రాజేశం సీఐ కృష్ణ, ఎస్ఐ శ్రీధర్‌గౌడ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సిసి కెమోరాలతో పాటు ఎల్ఈడి టివిని అందజేసిన నాయకులను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొల్చారం, నవంబర్ 7 ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తగిలి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... సంగాయిపేట గ్రామానికి చెందిన బేగరి సుధాకర్ గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. కాగా ఈ నెల 2వ తేదీన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజ్ వైర్ వేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుధాకర్ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య బేగరి అలిసా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.



తున్కిఖాల్సాలో కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాదవరెడ్డి

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**వర్గల్, నవంబర్ 7 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సూచించారు. సోమవారం వర్గల్ మండల పరిధిలోని తున్కిఖాల్సా, వేలూరు, నెంటూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. నిరంతరం రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్ రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతుబంధు అందజేస్తున్నారని, అలాగే రైతుబీమాతో పాటు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వమే రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు శ్రీరాం నర్సింలు, కటికె జానీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉపసర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, నవంబర్ 7 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోగల రంగనాయకుల స్వామి దేవాలయ ఆవరణలో జెడ్‌పిటిసి నిధులు రూ.5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్కుక్ రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మరాంచంద్రం తన నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. మరిన్ని నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, వార్డు సభ్యులు బాపురెడ్డి, ఆంజనేయులు, సుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, రాంరెడ్డి, పురోహితులు మాధవశర్మ, కార్తిక్‌శర్మ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, మొర్సు శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, పాపోళ్ళ రాజు, అనిల్, శ్రీకాంత్, భాస్కర్, ఆలయ భక్తబృందం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మంతూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**నర్సాపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం రైతుల పంటలకు మద్దతు ధరలు ఇచ్చేందుకుగాను పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈమేరక రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరిలించి విక్రయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, కౌన్సిలర్ రాంచందర్, నాయకులు ఆంజనేయులుగౌడ్, కన్నంగారి కిషన్, ఐకెపి సిసి ప్రవీణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన టిఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసిన టిఆర్ఎస్ నాయకులు

**నర్సాపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడం పట్ల సోమవారం నర్సాపూర్ మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ని కలిశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే బాధ్యత వహించిన గ్రామాల నుండి టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి కి మెజార్టీ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని టిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలూవాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, కౌన్సిలర్ రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు జ్ఞానేశ్వర్, సాగర్, నాయకులు కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, నవంబర్ 7, ప్రభాతవార్త:** మండలంలోని మంబాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇస్తారి శ్రీనివాస్ మరణించారు. ఈ విషయం గురించి గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు మనసున్న మహారాజు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌కు తెలిపిన వెంటనే స్పందించి ఆ కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయమని మండల ముదిరాజ్ సంఘం నాయకులను ఆదేశించారు. వెంటనే ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేష్ ముదిరాజ్, జింక గోపాల్ ముదిరాజ్, వై నర్సింలు, ఏ రాజు, ఆర్ కృష్ణ, ఆర్ నర్సింలు, ఆర్ ఆంజనేయులు, ఎన్ వీరయ్య, కె సాధు, ఎం భాషయ్య, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ

**మర్కుక్, నవంబర్ 7 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఉమ్మడి మెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, స్థానిక సర్పంచ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతులకు కెసిఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని గిట్టుబాటుధర పొందాలని సూచించారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2060,బి-గ్రేడ్‌కు రూ.2040 చొప్పున క్వింటాల్‌కు మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, మంజులనర్సింహులు, ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, తుమ్మల లక్ష్మినర్సమ్మ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, తహసీల్దార్ భవాని, వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, ఐకెపి ఎపిఎం ఆనంద్, ఉపసర్పంచ్ కనకయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ కనకయ్యముదిరాజ్, సిసి కవిత, రమేష్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, కొమురయ్య, ఆంజనేయులు, కిష్టారెడ్డి, శ్రీశైలం, గీసు మల్లేశం, భాస్కర్, పర్శరాములు, రైతులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



ఎర్రవల్లిలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

# సారు... సమయానికి రారు.. విద్యాబోధన చేయరు...

### గాండ్లబావి గిరిజన తండా పాఠశాల పరిస్థితి

**అల్లాదుర్గం, నవంబర్ 7, ప్రభాతవార్త:** పిల్లలు పాఠశాలకు వెళ్తున్నా ఉపాధ్యాయులు సమయానికి రారు... విద్యాబోధన చేయరు... సంబంధింత అధికారుల పర్యవేక్షణలేక ఇష్టానుసారంగా రావడం, పోవడం మామూలైపోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గాండ్లబావి గిరిజన తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి. ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. పాఠశాలలో 1-5వ తరగతివరకు ఉంది. విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు పాఠశాలకు ఇష్టానుసారంగా రావడం మూడు గంటలకే వెళ్లిపోవడంతో తమ పిల్లలకు విద్యాబోధన సక్రమంగా జరగడంలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లిరావడమే జరుగుతుందని, విద్యాబోధన జరగడంలేదని వారు విమర్శిస్తున్నారు. చిన్నపిల్లలకు తొలిమెట్టులో విద్యాబోధన సక్రమంగా అందకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని వారు తెలిపారు. సోమవారం స్థానిక సర్పంచ్ రంజిత్‌నాయక్ పాఠశాలను పరిశీలించగా సమయం 10.30 నిమిషాలకూ ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులు ఆరుబయట కూర్చున్నారు. ఉపాధ్యాయుడు రావడంలేదా అని విద్యార్థులను సర్పంచ్ ప్రశ్నించగా గతంలో ఈ పాఠశాలకు ఉపాధ్యాయురాలు ఈ నెల 1వ తేదినుండి సెలవుపై వెళ్లడంతో ఈ పాఠశాలకు ప్రత్యామ్నాయంగా ఒక టీచర్‌ను నియమించారు, ఈ ఉపాధ్యాయుడు సమయానికి విధులకు రాకపోవడం, ఒకవేళ వచ్చిన మధ్యాహ్నం 3 గంటలకే వెళ్లిపోవడం, విద్యార్థులకు విద్యాబోధన చేయడంలేదని విద్యార్థులు సర్పంచ్‌కు తెలిపారు. ఇప్పటికైన సంబంధిత విద్యాధికారులు స్పందించి గాండ్లబావి గిరిజన తాండ పాఠశాలపై ప్రత్యేక చొరవతీసుకొని సమయవేళలో ఉపాధ్యాయుడు వచ్చేవిధంగా విద్యార్థులకు సక్రమంగా విద్యాబోధన చేసేల చూడాలని సర్పంచ్ అధికారులను కోరారు. ఈ విషయమై ఎంఈఓ బుచ్యా నాయక్‌ను ప్రశ్నించగా ఇప్పటినుండి పాఠశాలకు ఉపాధ్యయుడు సక్రమంగా విధులకు వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.




గాండ్లబావి గిరిజన తాండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక పాఠశాల ముందు కూర్చున్న విద్యార్థులు



వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

## ఎస్సీ బాలుర వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు న్యాయం, చట్టంపై అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. ఉన్నత విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదిగేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. గురువులు, తల్లిదండ్రులు, పెద్ద పట్ల మర్యాదతో ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు తోలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మాణెన్న, విజయ్‌కుమార్, రుద్రయ్యస్వామి, లీగల్ సర్వీసెస్, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండలంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సోమవారం మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండలానికి సంబంధించిన కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను ఆయ న పంపిణీ చేశారు. 20 మందికి కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లా డుతూ ఆడబిడ్డ వివాహాలకు ఆర్థికంగ ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం పేదల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఎంపిపి వి.హారిక మురళీగౌడ్, గ్రామ సర్పంచు జామ్ రవి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, మండల తహసీల్దార్ వాణిరెడ్డి, మాజీ చైర్మన్ వంగ పెం టారెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

### మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**నర్సాపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రహదారి పై కొండాపూర్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ గంగరాజు కథనం ప్రకారం... బాపట్ల జిల్లా, కారంచెడు మండలం కొండనలివారి పాలెం గ్రామానికి చెందిన చిరుమల వీరేష్‌బాబు(26) హైదరాబాద్‌లోని చింతల్‌లో ఉంటూ జీడిమట్లలోని హెటిరో ల్యాబ్‌లో ఉద్యోగం చేస్తున్నాడని తెలిపారు. ఆదివారం తోటిఉద్యోగస్తులు మామిడాల రాజ్‌కుమార్, దర్శనాల సాయిలు, బోందల శ్రీకాంత్‌తో కలిసి కారులో మెదక్ జిల్లాలోని ఏడుపా యల దుర్గమ్మ గుడికి వెళ్లి తిరుగు పయనమయ్యారు. ఈ క్రమంలో నర్సా పూర్ దాటి అడివిలో కొండాపూర్ సమీపంలో మూల మలుపు వద్ద ఎదురు గా వస్తున్న మరో కారు ఢీకొట్టింది. దీంతో వీరేష్‌బాబుకు తలకు తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మృతిచెందాడు. మిగిలినవారికి తీవ్ర గాయాలు కాగా వారిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించారు. వీరేష్‌బాబు మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. ఉదయం మృతుడి కుటంబీకులకు సమాచారం ఇవ్వగా తండ్రి చిరుమల సుగుణరావు వచ్చారని తెలిపారు. పోస్టుమార్టం చేసిన అనంతరం శవాన్ని అప్పగించారు. మృతుడి తండ్రి సుగుణారావు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

**దుబ్బాక, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక మండలంలోని పెద్దగుండావెల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ మహేందర్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన జాలిగం రాజు(32) కూలీ పనిచేసుకుంటు కుటుంబాన్ని పోషించేవాడు. సరైన పని దొరకకపోవడంతో కుటుంబ పోషణకై అప్పులు చేశారు. దీంతో చేసిన అప్పులు కుప్పలుగా పెరిగిపోయాయి. కాగా చేసిన అప్పు తీర్చలేకపోగా, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు రాజుని వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బత్తుల మహేందర్ తెలిపారు.

**మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం...**

జాలిగం రాజు అప్పుల బాధతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పెద్దగుండావెల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సద్దిరాజిరెడ్డి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లుగారి ప్రభాకర్(ప్రేం), నాయకులు ప్రకాషం, గెండెల రవి, బాబు, మహేష్, గౌటి రవి, తదితరులు ఉన్నారు.

# రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనతిభూంరెడ్డి

**దుబ్బాక, నవంబర్ 7, ప్రభాతవార్త:** రైతుల మేలుకోసమే సీఎం కేసీఆర్ సర్కార్ ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మండల ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనతిభూంరెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలో ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్ శెట్టిసంతోషలక్ష్మి, పోతారం గ్రామ సర్పంచ్ గడిల్ల జనార్ధన్ రెడ్డి, గంబీర్‌పూర్ కరికె భాస్కర్, శిలాజినగర్ మాదురి శ్రీనివాస్, వెంకటగిరి తాండ పెంటమ్మ, గోసన్‌పల్లి దొండడి లక్ష్మి, రఘోత్తంపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి దేవ్‌రెడ్డి, ఆకారం సర్పంచ్ కాస నాగభూషణం, బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య, రామక్కపేట సర్పంచ్ చింతల పద్మ ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసంలు కలసి ఐకేపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రార ంభించారు. అలాగే పట్టణంలో లచ్చపేట వార్డులోని కౌన్సిలర్లు కురపాటి బంగారయ్య, నంద్యాల శ్రీజాశ్రీకాంత్, మొదటి వార్డులో నిమ్మరజిత యాదగిరి, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కౌలాసంలు కలిసి ఐకేపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఏ గ్రేడ్ రకానికి రూ. 2060, బీ గ్రేడ్ రకానికి రూ. 2040 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అచ్చమ్మగారి రాంరెడ్డి, సంగెపు శోభస్వామి, పోలబోయిన లక్ష్మినారాగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ కాల్వ నరేష్, పిఎసిఎస్ డైరెక్టర్లు గజబింకర బాల్ రాజు, ప్రభాకర్ రెడ్డి, ఎంపిడిఓ భాస్కర శర్మ, ఎపిఎం దాకయ్య, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఆర్టీసీ యూనియన్ ఆధ్వర్యంలో సంబరాలు

**హుస్నాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరు సోమవారం హుస్నాబాద్ యూనియన్ నాయకులు మధ్యాహ్నం విరామ సమయంలో మునుగోడు ఉపఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, దేవేందర్‌రెడ్డి, రమణారెడ్డి, ఎల్లయ్య, పిఎస్‌గౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై ఉద్యమించే ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ : జేరిపోతుల జనార్ధన్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి



మాట్లాడుతున్న జనార్ధన్

విద్యారంగ సమస్యలపై ఉద్యమించే ఏకైక సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) అని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ అన్నారు. సోమవారం సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో ఏఐఎస్ఎఫ్ జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అలుపెరగని పోరాటాలు నిర్వహించే ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా ఎప్పటికప్పుడు ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థులకు వద్యను దూరం చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగెం మధు,జిల్లా నాయకులు మిట్టపల్లి సుధాకర్, రత్నాకర్, మల్లేష్, అరవింద్, మహేష్, అనీల్, ధనుష్, భువన, అంజలి, పూజిత, ఏఐటియుసి నాయకులు బెక్కంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం పౌర్ణమి రోజు కిటకిటలాడిన ఆలయాలు



మార్కండేయ దేవాలయంలో దీపాలాంకరణ చేస్తున్న మహిళలు

**అల్లాదుర్గం, నవంబర్ 7, ప్రభాతవార్త:** కార్తీకమాసం పౌర్ణమి సోమవారం అల్లాదుర్గంతోపాటు మండలంలోని గడిపెద్దపూర్, ముస్లాపూర్, చిల్వర్, సీతానగర్, చేవెళ్ల, బహిరన్‌దిబ్బ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. ఈ కార్తీకమాసం దిపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అల్లాదుర్గంలోని స్థానిక ఈశ్వరుని ఆలయంలో, అదే విధంగా మార్కండేయ దేవాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని (శివాలయం)లో శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. శివాలయంలో రుద్రాభిషేకం, ప్రాదోశపూజ, దీపోత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్తీకమాసం సందర్భంగా భక్తులు దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించి, ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈ కార్తీకమాసంలో రోజు ఉదయాన్నే మహిళలు ఇండ్లల్లోని తులసి చేట్టుకు పూలమాలలు వేసి ప్రత్యేక దీపారాధన చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## వనదుర్గా భవాని క్షేత్రంలో కార్తీక దీపోత్సవం

**పాపన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంతో పాటు పరిసరారాలు కార్తీక దీపాలతో జిగేలుమంది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆలయాలకు చేరుకున్న భక్తులు దీపాలను వెలగించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ మండపం నుంచి భక్తులు భజనలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ రాజగోపురం, శివాలయం మీదుగా పల్లకి సేవ ఆలయానికి చేరుకుంది. ఆలయపరిసరాలు సోమవారం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

## న్యాయం చేయాలంటూ కార్మికుల ఆందోళన

**హత్నూర, నవంబర్ 7, ప్రభాతవార్త:** హత్నూర మండల బోర్పట్ల గ్రామ పరిధిలోని అరబిందో ఫార్మకంపెనీ కార్మికులు న్యాయం చేయాలంటూ సోమవారం ఆందోళన చేపట్టారు. దినసరి వేతనంపై పనికల్పించాల్సిన యాజమాన్యం, తమకు పనిచేయడానికి అవకాశం ఇవ్వకుండా, ఇతర రాష్ట్రాల కార్మికులకు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపిస్తు ఉదయం పరిశ్రమ గేటుముందు ఆందోళన చేపట్టారు. యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ వారంలో రెండు, మూడు రోజులు గ్యాప్ ఇస్తూ పనికి అవకాశం ఇస్తున్నారని, అదే ఇతర రాష్ట్రాల కార్మికులకు వారం రోజుల పాటు పనికి అవకాశం కల్పిస్తున్నారని వారు ఆరోపించారు. స్థానికులకు అన్యాయం చేస్తూ ఇతర రాష్ట్రాల కార్మికులకు పనికల్పించడం ఎంతవరకు సమంజసం అంటూ వారు ప్రశ్నించారు. కార్మికులు ఆందోళన చేస్తున్న విషయంతెలుసుకున్న పరిశ్రమ ప్రతినిధులు కార్మికులతో మాట్లాడి న్యాయం చేస్తామంటూ హామీనివ్వడంతో ఆందోళన విరమించారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. CHETLAPALLI GURUMURTHI S/o. Sri. CHETLAPALLI NARAYANA,** aged about 36 years, Occ: Business, R/o. H.No.1-47, Yavapur Village, Toopran Mandal, Medak District, Telangana State, has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. CHETLAPALLI GURUMURTHI** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and Parcel of Open Plot No. 218/Western Part, admeasuring 100 Sq. yds., or 83.61 Sq.mts., (Out of 200 Sq. yds.,) in Survey No.20/1^A1, Residential Area, Situated at Hussainpur Village, Toopran Mandal, Medak District, Regn. Sub-Dist: Toopran, Regn. Dist: Medak at Sangareddy, Grampanchayath Hussainpur, M.P.P. Toopran, Z.P.P. Medak, Telangana State and bounded by: NORTH : Plot No. 229, SOUTH : Road, EAST : Plot No. 218/ Eastern Part (Vendor), WEST : Plot No. 217.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. CHEKKALA KANAKASENA S/o. Sri. CHEKKALA NARSIMLU,** aged about 28 years, Occ: Agriculture, R/o. H.No. 11-27, Jagadevpur Village & Mandal, Siddipet District, Telangana State, has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. CHEKKALA KANAKASENA and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Pan tile House Bearing Door No. 11-27, (Assessment No. 320628701081), admeasuring 142 Sq. yds., or equivalent to 118.73 Sq. mts., house constructed plinth area 368 Sft., Block No. 11, Residential area Situated at Jagadevpur Village and Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sangareddy, Jagadevpur Grampanchayath, M.P.P. Jagadevpur, Z.P.P. Siddipet, Telangana State and bounded by: NORTH: 9 Feet Way, SOUTH: House of Narla Chandraiah, EAST: House of Ragula Pramila, WEST: C.C. Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

## గ్రంథాలయంను ప్రారంభించిన సెక్టోరియల్ అధికారి

**సంగారెడ్డి టౌన్, నవంబరు 7, ప్రభాతవార్త:** రూం టు రీడ్ స్కూల్ లైబ్రరీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంపి జిపిఎస్ సంగారెడ్డి లోని గ్రంథాలయంను సెక్టోరియల్ అధికారిణి అనురాధ ప్రారంభించారు. ఈ సందర్బంగా అనురాధ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఓరల్ ల్యాంగేజ్ డెవలప్‌మెంట్ స్కిల్స్, రాయడం, చదవడంపై నైపుణ్యానికి లైబ్రరీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు మధురవేణి, విజయ, మాధవి, సుజాత,అమృత, వాణి, సమీన, మెహర్, నాహిదా పర్వీన్, గ్రంథాలయంకోచ్ కోట, గీత పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీడీ టీకాలు



రేజింతల్ పాఠశాలలో టీడీ టీకాలు వేస్తున్న ఆస్పత్రి బాధ్యులు

**న్యాల్‌కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు ధనుర్వాతం, కంఠసర్పి వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు టీడీ టీకాలు వేసుకోవాలని మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైధ్యులు నరేందర్ సూచించారు. సోమవారం ఆస్పత్రి పరిధిలోని రేజింతల్ గ్రామంలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ నెల 19వ తారీఖు వరకు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యను ఆర్జిస్తున్న 10 సంవత్సరాల వయసు నుంచి 16 సంవత్సరా వయసు గల విద్యార్థులు (5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు) విధిగా టీకాలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు భోజనం చేసిన తరువాత ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు విద్యార్థులకు టీకాలు వేస్తారన్నారు. బడికి దూరంగా ఉన్న విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వేసుకోవాలని వివరించారు.

### ఝరాసంగంలో..



విద్యార్థులుకు టీకాలు వేస్తున్న వైద్యుల దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు సోమవారం టీడీ టీకాలు వేశారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, మండలంలోని కుప్పానగర్, ఎల్గోయి గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఆయా పాఠశాలల్లో విద్యను ఆర్జిస్తున్న 941 మంది విద్యార్థులకు గాను సోమవారం 197 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామాన్ని సందర్శించిన మంత్రి

**శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామాన్ని సోమవారం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సందర్శించారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు ల మాతృమూర్తి ఇటీవల మృతిచెందటంతో వారి నివా సానికి మంత్రి మల్లారెడ్డి వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. మాజీ ఎంపిపి సింగం సత్యనా రాయణను, గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, వారి సోదరుడు సింగం కృష్ణలతో మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి వెంట పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన్‌కల్ గ్రామ పంచాయతీలో డిఎల్‌పివో స్మిత విచారణ

**మేడ్చల్, నవంబర్ 7. ప్రభాతవార్త ః**

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నూతన్‌కల్ గ్రామంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్మిత సోమ వారం విచారణ చేపట్టారు. వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని నూ తన్‌కల్ గ్రామంలో 2016=17వ సంవత్సరంలో మంచినీటి ఎద్దడికి సంబం దించి అక్రమ బిల్లులు పెట్టి పెద్ద మొత్తంలో అవకతవకలకు పడ్డారని ఆరోపి స్తూ గ్రామానికి చెందిన దొంగల వెంకట్‌రెడ్డి ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీపీవో స్పందించి విచారణ జరుపాలను డీఎల్‌పీవోను ఆదేశించారు. కాగ ఈ విషయమై సోమవారం గ్రామ పంచాయతీలో డీఎల్‌పివో స్మిత విచారణ చేప ట్టారు. ఈ సందర్బంగా ఆయా సంవత్సరాల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యం లో మంచినీటి సరఫరాకు గాను గ్రామ పంచాయతీ ద్వార ట్యాంకర్లతో పంపి ణీ చేసిన విషయంలో ఎక్కువ మొత్తంలో నిధులు డ్రా చేశారని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎలాంటి సంబందం లేకుండా బిల్లులు డ్రా చేయడానికి ఎంబీలు ఎలా తయారు చేశారో ఫిర్యాదుదారుడు విచారణ అధికారికి తెలిపాడు. అవక తవకలు పాల్పడి వారితో పాటు బిల్లులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్బంగా కోరాడు.

## దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం

**-మండల విద్యాధికారి రాంరెడ్డి**

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త ః** తెలంగాణ సమగ్ర శిక్ష హైదరా బాద్,అలిముకో ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదీజిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా వైద్యశిబి రం ఏర్పాటు చేయనున్నారని ఎంఈఓ రాంరెడ్డి అన్నారు.ఈ విబిరంలో ది వ్యాంగులను పరీక్షించి అవసర మైన వారికి ఉచితంగా ఉపకరణాలను అందజే యడం జరుగుతుందని అన్నారు.వైద్యశిబిరంకు హజరయ్యేవారు ఆధార్‌కా ర్డు,ఆదాయ ధ్రువీకరణ పత్రం,రేషన్‌కార్డు జీరాక్స్‌లు,సదరం సర్టిఫికేట్ అందు లో 40'% కంటే ఎక్కువగా వైకల్యం ఉండాలి.సదరం సర్టిఫికేట్ లేనివారు ప్రభుత్వ వైద్యుని నుండి సర్టిఫికేట్ పొంది,దానిపైన మండల ఎంఈఓ లేదా ప్రధానోపాధ్యాయుల ద్వార ధ్రువీకరించి తీసుకురావాలి.వైకల్యం కనిపించే విధంగా రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు,వయస్సు 0 నుండి 18 సంవత్స రాలు గల దివ్యాంగులు అర్హులు అన్నారు. విద్యాధికారులు, కాంప్లె ప్రధానో పాధ్యాయులు అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు.

**నేడు జి20 ప్రెసిడెన్సీకి సంబంధించి లోగో,థీమ్ వైబ్‌సైట్ ఆవిష్కరణ**

పిఎం నరేంద్ర మోదీ నేడు సాయత్రం 4.30 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా భారతదేశం యొక్క 20 ప్రెసిడెన్సీ లోగో, థీమ్ మరియు వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తారు. లోగో,థీమ్ మరియు వైబ్‌సైట్ రాబోయే సంవత్సరంలో భారతదేశ దృక్పథా న్ని మరియు విస్తృతమైన ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తాయి. భారతదేశం డిసెంబర్ 1,2022 నుంచి జి20 ప్రెసిడెన్సీని స్వీ కరిస్తుంది. రాబోయే జి20 2023 సమ్మిట్ అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన సమస్యలపై తన నిబద్ధత మరియు నాయకత్వాన్ని ప్రదర్శించడానికి భారతదేశానికి ఒక ప్రత్యేకమైన మరియు అపూర్వమైన అవకాశాన్ని అందిస్తుంది.

# శివనామ స్మరణతో సంగారెడ్డి



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం



ఆలయంలో భక్తులకు అన్నదానం చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి దృశ్యం



శివాలయంలో పూజలు చేస్తున్న భక్తుల దృశ్యం

**పటాన్‌చెరువు/అమీన్‌పూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీక మాసంలో సోమవారాన్ని పురష్కరించుకుని శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పటాన్‌చెరువుతో పాటు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని వేదబ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, సామూహిక దీపోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లి కార్జున స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, పటాన్ చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, టిఆర్ఎస్ నాయకులు దశరత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### జిన్నారంలో..

**జిన్నారం, నవంబరు 7, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో కౌన్సిలర్, టిఆర్ఎస్ నాయకులు వి చాంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన (తీర్థప్రసాదం) వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు వి హనుమంత్‌రెడ్డి, వి యాదిరెడ్డి, మాజీ ఎంటిసిసి సభ్యులు రాజు, నాయకులు మోహన్‌రెడ్డి, అర్చకులు రవి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హద్నూర్‌లో..

**న్యాల్‌కల్, నవంబరు 6, ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురష్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామంలో రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొలువు దీరిన శివలింగానికి గ్రామానికి చెందిన భక్తులచే మాసంలోని అన్ని రోజులలో ఉదయం 6గంటలకు గ్రామ భక్తులచే పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్తీక మాసం 23వ రోజైన సోమవారం గ్రామానికి చెందిన తిరుమల బక్కారెడ్డి, చాకలి ఆశప్ప కుటుంబ సభ్యులు ఆలయ పూజారి శివమూర్తిస్వామి, సిద్దయ్యస్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### మనూర్ మండలంలోని శివాలయాల్లో..

**మనూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** పవిత్రమైన కార్తీక మాసం సోమవారాన్ని పురష్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లోని శివలింగాలకు అభిషేక పూజా కార్యక్రమాలతో పాటు రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. ఆలయాలకు చేరుకున్న భక్తులకు ఆలయాల అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచాలను చేశారు. ఆయా గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.

### ఉమ్మడి పుల్కల్ మండలంలో..

**పుల్కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలో సోమవారం కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలకు కుటుంబ సభ్యులు తమ పిల్లా పాపలతో చేరుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సింగూరులో కొలువున్న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో భక్తులు భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుల్కల్ మండలంలోని పుల్కాల్ బస్వాపూర్ గ్రామాల్లో దీపారాధన కార్యక్రమాలు చేపట్టారు. చౌటకూరు మండల కేంద్రంలోని శ్రీ కాశీ అన్నపూర్ణ ఆలయానికి భక్తులు సోమవారం ఉదయాన్నే చేరుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళల్లో ఆయా ఆల యాల్లో దీపారాధనతో దీపోత్సవ కార్యక్రమాలను నిర్వ హించారు. శివంపేట, సుల్తాన్‌పూర్, సరాపల్లిగూడెం, కోర్పుల్ గ్రామాల్లోని మహాదేవ ఆలయాల్లో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

### అమీన్‌పూర్‌లో..

**అమీన్‌పూర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** కార్తీక మాసం పురస్కరించుకొని పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాల పరిధిలోని వివిధ శివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బాలమణి శ్రీశైలం అధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమం, సామూహిక దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

## పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ అండ

**-50 మందికి 21లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే**

**పటాన్‌చెరువు, నవంబరు 7, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులు అండగా నిలుస్తున్నాయని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన వారికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగాలకు గురైన పేదలు కార్పోరేట్ ఆస్పత్రులలో మెరుగైన చికిత్సలు అందుకునేందుకు చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జడ్పీటిసి సభ్యులు సుధాకర్‌రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపిపి అధ్యక్షులు దేవానంద్, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కార్పోరేటర్‌లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేశ్ యాదవ్, మాజీ ఎంపిపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, టిఆర్ఎస్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయ్ భాస్కర్‌రెడ్డి, సోమిరెడ్డి, వెంకటేశ్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, లబ్దిదారుల కుటంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రీ ఆర్డీసీ క్యాంపుకు విద్యార్థి గౌరంగో జెనా ఎంపిక

**పటాన్‌చెరువు, నవంబరు 7, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్బంగా న్యూ ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించే కవాతులో పాల్గొనే వారికి ఎంపిక చేసేందుకు నిర్వహించే ప్రీ ఆర్డీసీ క్యాంపుకు హైద్రాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ బీఎస్సీ 3వ సంవత్సరం విద్యార్థి గౌరంగో జెనా ఎంపికయినట్లు గీతం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుజరాత్‌లోని ఆనంద్ జిల్లా సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 20 నుంచి 28వ తారీఖు వరకు జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌లో విద్యార్థి గౌరంగో జెనా పాల్గొంటారన్నారు. క్యాంప్‌లో భాగంగా నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌లో యాక్షన్ ఫోటోలు, బ్యానర్లు, చార్టులు, ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల నివేదికలు, నిర్వహించిన ప్రాజెక్టులు వంటి వాటిని ప్రదర్శించడంతో పాటు కవాతు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో సైతం శిక్షణ ఇస్తారన్నారు. భారతదేశం నలు మూలల నుంచి పాల్గొనే ఎన్ఎస్ఎస్ వలంటీర్లలో 2వందల మంది అత్యుత్తమ ప్రతిభావంతులను గణతంత్ర దినోత్సవ కవాతుకు ఎంపిక చేస్తారన్నాని డాక్టర్ నాగేంద్రకుమార్ వివరించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే




సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన వ్యక్తి కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స అందుకునేందుకు బాధిత కుటుంబానికి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు సోమవారం సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని పడియాల్ తండాకు చెందిన రాథోడ్ హెంసింగ్ ఇటీవల ఆనారోగ్యంతో అవస్థలు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితుడు మెరుగైన చికిత్స అందుకునేలా 2లక్షల 50వేల రూపాయల సిఎంఆర్ఎస్ పథకంలో మంజూరు అయ్యేలా చేసి సోమవారం చెక్కును అందచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని చక్రపాణి సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా ఎనిమిది వేల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు సోమవారం పటాన్‌చెరులో ఏర్పాటు చేసిన సమావేశంలో చక్రపాణికి సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడం అభినందనీయం

**-మేడ్చల్ ఎంపిపి రజిత, జడ్పిటిసి శైలజ**

**మేడ్చల్, నవంబర్ 7. ప్రభాతవార్త ః**

నిరుపేదలకు ఆదుకునేందుకు గాను జెసిఐ, నెస్లే ఇండియా స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న సేవలు అభినందనీయమని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సోమవారం జెసిఐ. నెస్లే ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న కడు నిరుపేదలకు సంస్థ ఆధ్వర్యంలో సపలు రకాల సేవలు అంది స్తూ వారిని ఆదుకుంటున్నారని అన్నారు. ఈ అవకాశాలను పేదలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. దాతలు కూడ ముందుకు వచ్చి సేవల అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, వైస్ ఎంపిపి గోపని వెంకటేష్, స్థానిక ఎంపిటిసి కుమార్ యాదవ్, వార్డు సభ్యులతో పాలు నెస్లే ఇండియా కార్పోరేట్ అఫైర్స్ మేనే జర్ వసీం అహమ్మద్, జెసిఐ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, తెలంగాణ శాఖ అధ్యక్షుడు రమేష్, హైదరాబాద్ చాలెంజర్స్ అధ్యక్షుడు శైలజా శేఖర్, జోన్ ఆఫీసర్, ప్రాజెక్టు కో ఆర్డీనేటర్ విశ్వేశ్వర్ రావు, రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గం ఎంఈఓ కార్యాలయంలో పాఠశాల చైర్మన్లు, హెచ్‌ఎంలతో చర్చిస్తున్న ఎంఈఓ

## బాలికల పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామస్థులతో చర్చించిన ఎంఈఓ**

**అల్లాదుర్గం, నవంబర్ 7, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల సమస్యలను పరిష్కరించేందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఈఓ బుచ్యా నాయక్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. గతంలో బిజెపి నాయకులు రెండు సార్లు మెదక్ జిల్లా కలెక్టర్‌కు రెండు సార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం కానందున గత పదిరోజుల కిందట మానవహక్కుల కమిషన్‌ను బిజెపి నాయకులు, అల్లాదుర్గం అసెంబ్లీ సాదన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం, బిజెపి నాయకులు ఆశ్రయించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించుటకు విద్యాశాఖ తన ప్రయత్నాన్ని వేగవంతం చేసింది. సోమవారం నాడు స్థానిక సర్పంచ్ అంజి యాదవ్, ఎస్ఎంసి చైర్మన్లు చాకలి కిష్టయ్య, గొండ్ల యాదయ్య, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు గ్రామ పెద్దలతో కలిసి పాఠశాల ఆవరణను పరిశీలించారు. ఎంఈఓ బుచ్యా నాయక్ మాట్లాడుతూ బాలికల పాఠశాల ప్రక్కన అనుకొని చెరువుల తలపించే మురికి నీటిని వెంటనే తొలగిస్తామని, పాఠశాల పరిశ్రుభత కోసం తగిన చర్యలు తీసుకుంటామని, మెరుగైన టైలెట్స్ సౌకర్యాలను విద్యార్థినీలకు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఒకే పాఠశాల భవనంలో ప్రాథమిక పాఠశాల, జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల తోపాటు సక్సెస్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం, మూడు పాఠశాలలను నడపడం వలన విద్యార్థుల జనాభా పెరిగి తరగతిగదులు సరిపోవడం లేదని, ప్రాథమిక పాఠశాలలో తప్పనిసరిగా క్రీడా మైదానం ఉండాలి కానీ, ఇక్కడ క్రీడా మైదానం లేనందున విద్యార్థుల ఎదుగుదలలో ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు. ఇందులో ఉన్న ప్రాథమిక బాలికల పాఠశాలను ఎస్ఎంసి తీర్మానాలతో బాలుర ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చుటకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించడం జరిగిందన్నారు. అక్కడి పాఠశాలలో బాలికల కోసం పూర్తి టాయిలెట్స్ సౌకర్యం కల్పించగానే వెంటనే అక్కడికి మార్చాలని ఆయన తెలిపారు. పై పాఠశాలల వివిధ సమస్యలన పరిష్కరించడానికి అల్లాదుర్గం సర్పంచ్ గ్రామపెద్దల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారి సహకారంతో వెంటనే పనులు పూర్తిచేయిస్తామని సర్పంచ్ అంజి యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బస్వరాజ్, ఎస్ఎంసి చైర్మన్లు చాకలి కిష్టయ్య, గొండ్ల యాదయ్య, మాజీ వార్డు సభ్యులు బేతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనుంజయ గౌడ్, రవికుమార్, బేబి, విఠల్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వర్షం బాధితులకు చెక్కులు పంపిణీ

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



వర్షాలకు నష్టపోయిన బాధితులకు పరిహారం అందిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**జిన్నారం, నవంబరు 7, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటోందని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముగ్గురికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేయడంతో పాటు ఇటీవల వర్షాలతో ఇబ్బందులు పడ్డ 83 మందికి 3200రూపాయల చొప్పున బాధితులకు సహాయం అందించారు. బొల్లారంలో వర్షాలకు ఇల్లు కూలి మృతి చెందిన బాధితుడి కుటుంబానికి 4లక్షల రూపాయలు అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహించేలా పాలన సాగిస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వెనుక డ్రైనేజీ మురుగు నీటిలో వలస కార్మికుడు నిసార్ కుమారుడు పడి మృతిచెందాడం చాలా బాధకరమైన విషయమని షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ ఆవేద న వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20వేల ఆర్థిక సహాయం అందజేశారు

## పేట తహసీల్దార్‌కు సన్మానం

**సదాశివపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:** నూతనంగా సదాశివపేట మండల తహసీల్దార్‌గా పదవి బాద్యతలు చేపట్టిన మనోహర్ చక్రవర్తిని సోమవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు తెలంగాణ ఉధ్యమకారుడైన నవాబు రాచిరెడ్డి అధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా తహసీల్దార్‌ను కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. రాచిరెడ్డితో పాటు మండల పార్టీ నాయకులు రాచయ్యస్వామి, అనంత్‌రెడ్డి, వెంకటాపూర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 7, ప్రభాతవార్త:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) 3వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా ఉన్న ఎం సురేష్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగం సమస్యల పరిష్కా రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటా లను నిర్వహిస్తామని అన్నారు. పెండింగ్లో ఉన్న 3,280 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్‌ని విడుదలపై ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులకై రాబోవు రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని అన్నారు.

## జిల్లా వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శిగా దేవయ్య

**పాపన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈగ దేవయ్యను నియమిస్తూ సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్‌కు, అందుకు సహకరించిన నాయకులకు దేవయ్య కృతజ్ఞతులు తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## గొవింద్‌రాజ్‌పల్లిలో పూరిళ్లు దగ్ధం



మంటల్లో కాలిపోయిన పూరిళ్లు

**హత్నూర, నవంబర్ 7, ప్రభాతవార్త:** హత్నూర మండలం గొవింద్‌రాజ్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో పురిళ్లు దగ్ధం అయ్యింది. విద్యుత్ షాట్ సర్కిట్‌వల్ల చెలరేగిన మంటలలో పురిళ్లు పూర్తిగ దగ్ధం అయ్యిందని బాధితుడు ఎల్లయ్య తెలిపాడు. ఈ అగ్నిప్రమాదంలో 20 వేల నగదు, ఫ్రిజ్, బీరువా, బట్టలు, బియ్యం పూర్తిగా కాలిపోయాయని ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వ అధికారులను కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఎక్స్‌రే శిబిరం

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త ః**

బొంరాస్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు ఉచిత ఎక్స్ రే శిబిరం నిర్వహించడం జరిగిందని ముఖ్యఅతిథులుగా జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పాల్వన్ కుమార్,డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్,డాక్టర్ ధరణికుమార్ పాల్గోన్నారు.అనంతరం కొడంగల్,దౌల్తాబాద్ మండలలో పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుతున్న వైద్యసదూపాయాలను వారు పరిశీలించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 160 మందిని పరీక్షించగా 6మందికి టిబి పాజిటీవ్ రావ డం జరిగిందని డాక్టర్ అరుణ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త ః** ఉచిత చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని బొంరాస్‌పేట్, కొడంగల్ మండలల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చెరువులలో చేపపిల్లలను వదిలారు. కొడంగల్, బొంరాస్‌పేట్ మండలంలోని బొంరాస్‌పేట్ పెద్దచెరువు,కాకరవాణి ప్రాజేక్టు ఏర్పుమళ్ళ,చౌదర్‌పల్లి గ్రామాల్లో చెరువులలో చేపపిల్లలను వదిలారు. చౌదర్ పల్లిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 100% సబ్సిడీ తో ఉచితంగా చేపపిల్లలను పింపిణీ చేస్తుందన్నారు.మత్స్యకారులు పెద్దచేపపి ల్లలను మాత్రమే చెరువులలో వదిలాలి అన్నారు.